నవతెలంగాణ గురువారం 3 జులై 2025

9-12 తరగతుల విధానంపై అధ్యయనం చేయండి

పది పాసైన ప్రతి విద్యార్థీ

# ఇంటర్ పూర్తి చేయాలి

- కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు సాధించాలి
- యంగ్ ఇండియా గురుకులాల ప్రగతిపై నివేదిక ఇవ్వండి : విద్యాశాఖ సమీక్షలో అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పదో తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతి క్క విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి సేలా చూడాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ధికారులను ఆదేశించారు. పదోతరగతిలో పెద్ద ంఖ్యలో ఉత్తీర్ణత కనిపిస్తోందనీ, ఇంటర్ ార్తయ్యే సరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గి ోవడానికి గల సమస్యలను గుర్తించి వాటి రిష్కా రానికి కృషి చేయాలని సూచించారు. ద్యాశాఖపై హైదరాబాద్ లోని ఇంటిగ్రేటెడ్ మాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో ుఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సమీక్షా మావేశాన్ని నిర్వహించారు. విద్యార్థి జీవితంలో ంటర్మీడియట్ దశ కీలక మైనందున.. ఆ దశలో ద్యార్థికి సరైన మార్గ దర్శకత్వం లభించాల్సిన వసరముందని సీఎం అభిప్రాయపడ్డారు. ఇతర ాష్ట్రాల్లో 9 నుంచి 12వ తరగతి వరకు ంటుందనీ, అక్కడ డ్రాపౌట్స్ సంఖ్య తక్కువగా ందని అధికారులు సీఎంకు వివరించారు. ంటర్మీడియట్ వేరుగా, 12వ తరగతి వరకు ాఠశాలలు ఉన్న రాష్ట్రాల్లో అధికారులు అధ్య యనం చేసి ఈ విధానంపై సమగ్ర నివేదిక మర్పించాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ షయంలో విద్యా కమిషన్, ఆ విభాగంలో నిచేసే ఎన్జీవోలు, పౌర సమాజం సూచనలు, లహాలను పరిగణనలోకి తీసుకోవా లని సూచించారు. ఇంట ర్మీడియట్ విద్య మెరుగుకు అన్ని దశల్లో చర్చించి శాసనసభ లోనూ చర్చకు పెడతామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇంటర్మీడియట్‌లో విద్యార్థుల చేరికతో పాటు వారి హాజరుపైనా దృష్టిపెట్టాలన్నారు. యంగ్ ఇండియా గురుకుల విద్యాసంస్థల నమూ నాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిశీలించారు. ప్రతి పాఠశాల ఆవరణలో భారీ జాతీయ జెండా ఏర్పాటు చేయాలని అధికారులకు సీఎం సూచించారు. పాఠశాలల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలనీ, నిర్మాణాల ప్రగతిపై ప్రతి వారం తనకు నివేదికను సమర్పించాలని సీఎం అధికా రులను ఆదేశించారు. ప్రతి నియోజక వర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి యంగ్ ఇండియా గురుకుల పాఠశాలల నిర్మాణాలను చేపడతామన్నారు. ఇప్పటికే ఒక్కో పాఠశాలకు సంబంధించి స్థల సేకరణ పూర్తైనందున, రెండో పాఠశాలకు సంబంధించిన స్థల గుర్తింపు, సేకరణ ప్రక్రియపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. వీర నారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం నిర్మాణ నమూనాను సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. పలు మార్పులను సూచించారు. సాధ్యమైనంత త్వరగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి.బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ప్రత్యేక కార్యదర్శి హరిత, జేఎన్టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆ విద్యార్థుల నుంచి ఫీజులను వసూలు చేయొద్దు

- డిగ్రీ కాలేజీలకు ఉన్నత విద్యామండలి ఆదేశం
- వర్సిటీలు యాజమాన్యాలను పిలిచి మాట్లాడాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం ఆనర్స్, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ, బీసీఏ, బీబీఎం, బీసీఏ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్)లో సీట్లు పొంది ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హులైన విద్యార్థుల నుంచి ట్యూషన్ ఫీజులను వసూలు చేయొద్దని ఉన్నత విద్యామండలి ఆదేశించింది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రయివేటు డిగ్రీ కాలేజీ యాజమాన్యాలు విద్యార్థుల నుంచి ట్యూషన్ ఫీజులను వసూలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ట్యూషన్ ఫీజును కట్టాలంటూ విద్యార్థులను డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాళ్లు, యాజమాన్య ప్రతినిధులు ఒత్తిడి చేస్తున్నట్టు ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి రాష్ట్రంలోని ఏడు సంప్రదాయ విశ్వవిద్యాలయాల రిజిస్ట్రార్లకు లేఖ రాశామని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హులైన విద్యార్థుల నుంచి ఎలాంటి ట్యూషన్ ఫీజులను వసూలు చేయొద్దంటూ కాలేజీలను పిలిచి మాట్లాడాలని కోరారు. ఆ వర్సిటీల పరిధిలో అనుబంధ గుర్తింపు పొందిన డిగ్రీ కాలేజీలు ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హులైన విద్యార్థుల నుంచి ట్యూషన్ ఫీజు వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మన తెలంగాణ
గురువారం 3, జులై 2025

# బలవంతపు ఫీజు వసూళ్లను నియంత్రించండి

- దోస్త్ అడ్మిషన్ల తీరుపై నిఘా పెట్టాలి
- ప్రభుత్వానికి ఎంపీ ఆర్.కృష్ణయ్య లేఖాస్త్రం
- ఫీజు బకాయిలు విడుదల చేయాలని విజ్ఞప్తి



మన తెలంగాణ/విద్యానగర్: ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా బలవంతంగా ఫీజులు వసూలుచేస్తున్న కళాశాలను నియంత్రించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ అర్.కృష్ణయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణా రెడ్డికి మంగళవారం ఆయన ఒక బహిరంగ లేఖ రాశారు. దోస్త్ కౌన్సిలింగ్ ద్వారా కేటాయించిన విద్యార్థుల వద్ద ఆయా కాలేజీల యాజమాన్యాలు ప్రభుత్వ ఉత్తర్వులను ధిక్కరించి అడ్మిషన్ల కోసం బలవంతంగా ఫీజులు వసూలు చేస్తున్నరని తెలిపారు. బిసి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను ఫీజులు కట్టమని వేధిస్తున్నారని, ప్రభుత్వ జీవోను ఎంతమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. అన్ని కాలేజీలకు ప్రభుత్వం దాదాపు ఆరువేల కోట్ల రూపాయల ఫీజు బకాయిలు చెల్లించాల్సి ఉందని, అందువల్ల యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. పెండింగ్ ఫీజుల బకాయిలను విడుదల చేయకపోవడం వల్లనే విద్యార్థుల నుంచి అడ్మిషన్ సమయంలోనే ఫీజులు వసూలు చేస్తున్నారనీ ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజులు బకాయిలను వారం రోజులలో విడుదల చేసి దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలన్నారు. కౌన్సిలింగ్ లో దోస్త్ ద్వారా సెలెక్ట్ అయిన బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థులలో అర్హులైన వారికి జీవో ప్రకారం ఎలాంటి ఫీజులు వసూలు చేయరాదని ఈ లేఖలో గుర్తు చేశారు. పేదలు, ఆర్థిక స్తోమత లేనివారి చదువుల కోసమే ఫీజు రియంబర్స్మెంట్ స్కీంను తీసుకు వచ్చారని చెప్పిన ఆయన ఈ పథకం సక్రమంగా సాగేలా పాలకులు చొరవ చూపాలన్నారు. ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించడం లేదన్న కారణంతోనే ఈ ఏడాది అడ్మిషన్ల సమయంలోనే యాజమాన్యాలు ప్రభుత్వ జీవోలను ఉల్లంఘించి విద్యార్థులను వేధించి ఫీజులు వసూలు చేస్తున్నారనీ పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ పథకంపై ఆశతోనే బీద పిల్లలు చదువుకోవడానికి ముందుకు వస్తున్నందున నిబంధనలకు అనుగుణంగా అడ్మిషన్లు జరిగేలా చర్యలు తీసుకోవాలని కృష్ణయ్య ఆ లేఖలో కోరారు.

# టెన్త్ తర్వాత డ్రాపౌట్స్ ఉండొద్దు

- పదో తరగతి పాసైన ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్ పూర్తి చేసేలా చూడాలి
- యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రగతిపై నివేదిక సమర్పించాలి
- విద్యాశాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



మనతెలంగాణ/హైదరాబాద్ : పదో తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి చేసేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పదో తరగతిలో పెద్ద సంఖ్యలో ఉత్తీర్ణత కనిపిస్తోందని ఇంటర్మీడియట్ పూర్తయ్యే సరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచిం చారు. విద్యాశాఖపై ఐసిసిసిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమైనందున ఆ దశలో విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం లభించాల్సిన అవసరం ఉందని సిఎం అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటుందని అక్కడ డ్రాపౌట్స్ సంఖ్య తక్కువగా ఉందని అధికారులు సిఎంకు తెలియజేశారు. ఇంటర్మీడియట్ వేరుగా 12వ తరగతి వరకు పాఠశాలలు ఉన్న రాష్ట్రాల్లో అధికారులు అధ్యయనం చేసి ఈ విధానంపై సమగ్ర నివేదిక సమర్పించాలని సిఎం ఆదేశించారు

## చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం నిర్మాణ నమూనా పరిశీలన

ఇంటర్మీడియట్ విద్య మెరుగుకు అన్ని దశల్లో చర్చించి శాసనసభలోనూ చర్చకు పెడతామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్లో విద్యార్థుల చేరికతో పాటు వారి హాజరుపైనా దృష్టిపెట్టాలని సిఎం పేర్కొన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నమూనాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రతి పాఠశాల ఆవరణలో భారీ జాతీయ జెండా ఏర్పాటు చేయాలని సిఎం సూచించారు. ప్రతి నియోజకవర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణాలను చేపడతామన్నారు. ఇప్పటికే ఒక్కో పాఠశాలకు సంబంధించి స్థల సేకరణ పూర్తయినందున, రెండో పాఠశాలకు సంబంధించిన స్థల గుర్తింపు, సేకరణ ప్రక్రియపై దృష్టి సారించాలని సిఎం ఆదేశించారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం నిర్మాణ నమూనాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పలు మార్పులను సిఎం రేవంత్ సూచించారు.

సాధ్యమైనంత త్వరగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని సిఎం ఆదేశించారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ గురువారం 3 - 7 - 2025

# జిల్లాకు రెండు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు



● బాలురకు, బాలికలకు ప్రత్యేకంగా ఏర్పాటు ● విద్యాశాఖ సమీక్షలో సీఎం రేవంత్

హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో: పదవతరగతిలో ఉత్తీర్ణత సాధించిన ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్‌తో పాటు ఇతర ఉన్నత చదువులు పూర్తి చేసేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. 10వ తరగతిలో పెద్ద సంఖ్యలో ఉత్తీర్ణత సాధిస్తున్నప్పటికీ ఇంటర్మీడియట్ పూర్తయ్యేసరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల కారణాలను అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ బుధవారం విద్యాశాఖపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమైనందున, ఆ దశలో విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం అందించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి విద్యను అమలు చేస్తున్నారని, అందువల్ల అక్కడ డ్రాపౌట్స్ సంఖ్య తక్కువగా ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అలాంటి రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేసి సమగ్ర నివేదిక అందజేయాలని ముఖ్యమంత్రి సమావేశంలో పాల్గొన్న విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో విద్యా కమిషన్, ఆయా విభాగంలో పని చేసే ఎన్జీవోలు, పౌర సమాజం సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేయడానికి శాసనసభలోనూ చర్చకు పెడతామని, ఇంటర్‌లో విద్యార్థుల చేరికతో పాటు వారి హాజరుపైనా దృష్టిసారించాలని ఆయన కోరారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నమూనాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పరిశీలించారు. ప్రతి పాఠశాల ఆవరణలో భారీ జాతీయ జెండా ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలల నిర్మాణం ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్మాణాల ప్రగతిపై ప్రతి వారం తనకు నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణాలను చేపడతామన్నారు. ఇప్పటికే ఒక్కో పాఠశాలకు సంబంధించి స్థల సేకరణ పూర్తయినందున, రెండవ పాఠశాలకు సంబంధించిన స్థల గుర్తింపు, సేకరణ ప్రక్రియపై దృష్టిసారించాలని ఆదేశించారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం నిర్మాణ నమూనాను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ పలు మార్పులను సూచించారు. సాధ్యమైనంత త్వరగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ఉన్నతవిద్యా మండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డితో పాటు విద్యా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రభాత వెలుగు
గురువారం | హైదరాబాద్
03.07.2025
www.v6velugu.com



కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో విద్యాశాఖపై సమీక్ష నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

### టెన్త్ పాసైన ప్రతి స్టూడెంట్

# ఇంటర్‌లో చేరేలా చూడండి

## విద్యా శాఖ అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

- 9 నుంచి 12 తరగతుల విధానంపై స్టడీ చేయాలని సూచన

**హైదరాబాద్, వెలుగు:** పదో తరగతి పాసైన ప్రతి విద్యార్థి ఇంటర్మీడియెట్ పూర్తి చేసేలా చూడాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. టెన్త్ క్లాస్ పాసైన వారిలో కేవలం 85% మంది స్టూడెంట్లు మాత్రమే ఇంటర్‌లో చేరుతున్నారని తెలిపారు. 15% మంది ఇంటర్‌లో జాయిన్ కాకపోవడానికి గల కారణాలను గుర్తించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో విద్యాశాఖపై సీఎం రేవంత్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇంటర్మీడియెట్ డ్రాప్ అవుట్స్ 15% నమోదు కావడంపై సీఎం సీరియస్ అయ్యారు. ఇతర రాష్ట్రాల్లో 9 నుంచి 12వ తరగతి వరకు విద్య కొనసాగడం వల్ల డ్రాపౌట్స్ తక్కువని సీఎంకు అధికారులు తెలిపారు. ఈ విధానంపై స్టడీ చేసి సమగ్ర నివేదిక సమర్పించాలని, విద్యా కమిషన్, ఎన్జీవోల నుంచి సలహాలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఇంటర్ విద్య మెరుగుదలపై శాసనసభలో చర్చిస్తామన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, ప్రతి వారం నివేదిక సమర్పించాలని, ప్రతి స్కూల్ ఆవరణలో భారీ జాతీయ జెండాను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో బాలురు, బాలికలకు ఒక్కో పాఠశాలను నిర్మిస్తామని చెప్పారు. చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీ నిర్మాణానికి సంబంధించిన టెండర్లను త్వరగా పూర్తి చేయాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. సమీక్షలో సలహాదారులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

ఈనాడు గురువారం జులై 3, 2025

# డిగ్రీ స్పాట్ ప్రవేశాల్లో స్థానికేతరులకూ అర్హత

**ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి**

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి కళాశాలలు చేపట్టే స్పాట్ అడ్మిషన్లలో స్థానికేతర విద్యార్థులూ ప్రవేశాలు పొందేందుకు అవకాశం కల్పిస్తామని ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి స్పష్టం చేశారు. 'డిగ్రీ చదువుకూ స్థానికేతర సమస్య' శీర్షికన జూన్ 30న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. ప్రస్తుతం దోస్త్ మూడు విడతల సీట్ల కేటాయింపు పూర్తయ్యిందని, ఇంజినీరింగ్ చివరి విడత కౌన్సెలింగ్ ముగిసిన తర్వాత చివరి విడత దోస్త్ ప్రవేశాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం మిగిలిపోయిన సీట్లకు స్పాట్ ప్రవేశాలు జరుపుతామని, అందులో స్థానికేతర విద్యార్థులు కూడా ప్రవేశాలు పొందొచ్చని చెప్పారు. ఒకవేళ ఒక కళాశాలలో ఒకటే సీటు ఉండి, స్థానిక, స్థానికేతర విద్యార్థులు పోటీపడితే తొలి ప్రాధాన్యం స్థానిక విద్యార్థులకు ఇస్తామని స్పష్టం చేశారు.

# బీటెక్ సీట్లపై ఏం చేద్దాం...?

- **సీఎం రేవంత్‌రెడ్డి వద్ద రెండు గంటలపాటు చర్చ**

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో బీటెక్ బ్రాంచీలు, సీట్ల మంజూరుపై ప్రభుత్వ విధానమెలా ఉండాలి.. విద్యార్థుల నుంచి డిమాండ్ ఉన్న సీఎస్ఈ, సంబంధిత బ్రాంచీల్లో సీట్లు పెంచాలా.. లేక కోర్ బ్రాంచీల వరకే కొత్తగా ఇవ్వాలా అని సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో విద్యాశాఖ అధికారులు చర్చించారు. సీఎం స్వగృహంలో బుధవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో ప్రారంభమైన సమావేశం 11.15 వరకు సాగింది. పలు కళాశాలలు సీఎస్ఈ, సంబంధిత సీట్లను కోరుతున్నాయి. మరికొన్ని కోర్ బ్రాంచీలైన మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్ బ్రాంచీల్లో సీట్లు పెంచాలని ప్రతిపాదనలు అందజేశాయి. మరికొందరు ఆఫ్ క్యాంపస్‌లకు అనుమతి ఇవ్వాలని అడుగుతున్నారు. మరోపక్క ఈ నెల 6 నుంచి ఇంజినీరింగ్ వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఆయా కళాశాలలకు అనుబంధ గుర్తింపు ఇచ్చేందుకు జేఎన్‌టీయూహెచ్‌లో అప్పిలేట్ కమిటీ సమావేశాలు గురువారంతో ముగియనున్నాయి. ఈ పరిస్థితుల్లో తుది నిర్ణయం తీసుకోవడానికి కేవలం మూడు రోజులే సమయం ఉంది. అందుకే దీనిపై రాత్రి పొద్దుపోయిన తర్వాత కూడా సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో చర్చించారు. ఐఐటీల్లో కోర్ బ్రాంచీల్లో అయినా డిమాండ్ ఉందని, మరి ఇక్కడ కేవలం సీఎస్ఈపైనే ఇంత మోజు ఎందుకున్న చర్చ సాగింది. ఈ సందర్భంగా.. ఐఐటీలకు ఉన్న అంతర్జాతీయ గుర్తింపు కారణంగా ఏ బ్రాంచి వచ్చినా చాలనుకునే వారు ఉంటారన్న చర్చ సాగింది. రాష్ట్రంలో ప్రస్తుతం సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ బ్రాంచీల్లో తక్కువ సీట్లున్నా.. వాటిలో 50 శాతం లోపు మాత్రమే భర్తీ అవుతున్నాయి. ఆ బ్రాంచీల సీట్లు పెంచినా.. మిగిలిపోతాయన్న చర్చ సాగినట్లు సమాచారం. ఈ అంశంపై మరోసారి చర్చించి నిర్ణయం తీసుకోవాలని భావించినట్లు తెలుస్తోంది.

THE NEW INDIAN EXPRESS
HYDERABAD
TELANGANA
THURSDAY 03.07.2025

## TGCHE DIRECTS COLLEGES NOT TO COLLECT FEE FROM REIMBURSEMENT BENEFICIARIES

Hyderabad: The Telangana Council of Higher Education (TGCHE) on Wednesday directed universities to ensure that all private degree colleges under their jurisdiction do not collect tuition fees from students eligible for fee reimbursement from the state government. This move comes after several student organisations raised concerns with the TGCHE and the state government about private colleges forcing eligible students to pay tuition fees, despite being beneficiaries of the reimbursement scheme. TGCHE issued clear instructions to the private colleges to refrain from such practice. "All registrars of conventional universities must instruct the principals and managements of affiliated private degree colleges, university constituent colleges, and government colleges under your jurisdiction not to collect tuition fees from eligible students."

నవతెలంగాణ బుధవారం 2 జూలై 2025

# ఇంజినీరింగ్ సీట్లు అమ్ముకుంటున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

- ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉన్నత విద్యా మండలి చైర్మెన్‌కు వినతి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

'బీ' కేటగిరి సీట్లు అమ్ముకుంటున్న ఇంజినీరింగ్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మెన్, ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డికి ఏఐవైఎఫ్ బృందం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లా ఖాద్రీ, కార్యదర్శి కల్లూరు ధర్మేంద్రలు మాట్లాడుతూ కౌన్సిలింగ్ కంటే ముందే ఇంజనీరింగ్ కాలేజీల సీట్ల దందా జోరందుకుందన్నారు. ప్రయివేటు ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీల మధ్యవర్తిత్వంతో సీట్ల రిజర్వేషన్ ప్రక్రియకు తెరలేచిందని, వివిధ బ్రాంచ్‌ల సీఎస్సీ, ఐటీ, ఈఈఈ కోర్సుల సీటుకు సగటున రూ.15 లక్షల నుంచి రూ.25 లక్షల చొప్పున అమ్ముకుంటున్నాయని ఆరోపించారు. ఉన్నత విద్యా మండలి ఆదేశాలను, నిబంధనలను ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాలు తుంగలో తొక్కుతున్నాయని, కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం కాకముందే పేరొందిన ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీలు నిబంధనలు గాలికొదిలి సీట్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టాయని ఆరోపించారు. ఉన్నత విద్యా మండలి ఆదేశాలను పాటించని ఇంజినీరింగ్ కళాశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, సమితి సభ్యులు మాజీద్ అలీ ఖాన్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# బి కేటగిరి సీట్లు అమ్ముకుంటున్న ఇంజనీరింగ్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

## ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌కు ఎఐవైఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జూలై 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మేనేజ్‌మెంట్ కోటా(బి కేటగిరి) సీట్లను అమ్ముకుంటున్న ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బి కేటగిరి సీట్లను అమ్ముకుంటున్న ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వలిఉల్లా ఖాద్రీ, రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డికి మంగళవారం విజ్ఞప్తి చేశారు. ఇంజనీరింగ్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం ప్రారంభించిన ఎప్ సెట్-2025 కౌన్సిలింగ్ కంటే ముందే ఇంజనీరింగ్ కాలేజీల్లో సీట్ల దందా జోరందుకుందని మండిపడ్డారు. ప్రైవేట్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీల మధ్యవర్తిత్వంతో సీట్ల రిజర్వేషన్ ప్రక్రియకు తెరలేచిందని.. వివిధ బ్రాంచ్‌ల్లో సిఎస్ఈ, ఐటీ, ఈఈఈ కోర్సుల సీటుకు సగటున రూ.15 లక్షల నుంచి రూ.25 లక్షల చొప్పున అమ్ముకుంటున్నాయని విమర్శించారు. ఉన్నత విద్యామండలి ఆదేశాలను, నిబంధనలను ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలు తుంగలో తొక్కుతున్నాయని ధర్మేంద్ర మండిపడ్డారు. టాప్-10 కాలేజీల్లో సీట్లు ఇప్పిస్తామని కన్సల్టెన్సీలు గాలం వేస్తున్నారని ధ్వజమెత్తారు. ఉన్నత విద్యామండలి ఆదేశాలను పాటించని ఇంజనీరింగ్ కళాశాలలపై క్రిమినల్ కేసులు పెట్టి, గుర్తింపు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, బుధవారం 2 జూలై 2025

# ఇంజినీరింగ్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

## ఉన్నత విద్యామండలి చైర్మన్‌కు ఏఐవైఎఫ్ విజ్ఞప్తి


హైదరాబాద్, జులై 1 (నమస్తే తెలంగాణ): బీ-క్యాటగిరీ సీట్లు అమ్ముకుంటున్న ఇంజినీరింగ్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. మంగళవారం మాసాబ్‌ట్యాంక్‌లోని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డికి ఏఐవైఎఫ్ బృందం వినతిపత్రం అందజేసింది. ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లాఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర సంయుక్తంగా మాట్లాడుతూ.. కౌన్సెలింగ్ కంటే ముందే ఇంజినీరింగ్ కాలేజీల సీట్ల దందా జోరందుకుందని ఆరోపించారు. వివిధ బ్రాంచ్‌ల సీఎస్సీ, ఐటీ, ఈఈఈ కోర్సుల సీట్లను సగటున రూ.15 లక్షల నుంచి రూ.25 లక్షల చొప్పున అమ్ముకుంటున్నాయని మండిపడ్డారు. కన్వీనర్ కోటా పూర్తయిన తర్వాతనే మేనేజ్‌మెంట్ కోటాను భర్తీ చేయాలని, కానీ కన్వీనర్ కోటా ప్రక్రియ కంటే ముందే.. మేనేజ్‌మెంట్ కోటా సీట్ల అమ్మకాలపై యాజమాన్యాలు దృష్టి సారించాయని ఆగ్రహం వ్యక్తంచేశారు.

బుధవారం । 2 । జూలై । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# డిగ్రీనా? ఇంజనీరింగా?

## ఇంజనీరింగ్‌లో సీటు వస్తుందా?

- డిగ్రీలో సీటు వదిలేస్తే పరిస్థితి ఏంటి?
- తేల్చుకోలేకపోతున్న విద్యార్థులు
- కౌన్సెలింగ్‌ల మధ్య దూరంతో సమస్యలు
- వరుసగా కౌన్సెలింగ్‌లు పెట్టడమే పరిష్కారం అంటున్న నిపుణులు



సాక్షి, హైదరాబాద్: డిగ్రీలో సీటు వచ్చింది.. ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌కు కూడా వెళ్తున్నా.. కానీ కోరుకున్న చోట, ఇష్టమైన బ్రాంచ్‌లో సీటు వస్తుందో రాదో! ఇటు డిగ్రీలో సీటు కన్ఫాం చేసుకోవటమా? వదిలేయటమా? లా కోర్సు వైపు వెళ్లటమా? డిగ్రీలోనే కొనసాగటమా?.. ఇదీ ఇప్పుడు ఇంటర్ పూర్తయిన విద్యార్థుల పరిస్థితి. వివిధ కోర్సుల కౌన్సెలింగ్‌ల మధ్య ఎడం భారీగా ఉంటుండటంతో విద్యార్థులు ఎటూ తేల్చుకోలేని గందరగోళ స్థితిలో పడిపోతున్నారు.

రాష్ట్రంలో ఏటా దాదాపు 4 లక్షల మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పూర్తి చేస్తున్నారు. వీళ్లలో 1.06 లక్షల మంది ఇంజనీరింగ్‌లో చేరుతున్నారు. దోస్త్ ద్వారా డిగ్రీ కోర్సుల్లో 2.20 లక్షల మంది చేరుతున్నారు. ఇంకో 50 వేల మంది ఇతర కోర్సుల్లోకి వెళ్తున్నారు. కొంతమంది ఇతర రాష్ట్రాలకూ వెళ్తున్నారు. ఇంటర్ ఉత్తీర్ణులంతా ఏ కోర్సులో చేరాలన్నా ఉమ్మడి ప్రవేశ పరీక్షలు రాయాలి. ఆయా సెట్స్ నిర్వహించే కౌన్సెలింగ్‌లో పాల్గొనడం అనివార్యం. జాతీయ స్థాయి ఇంజనీరింగ్ కాలేజీల్లో చేరేవాళ్లను పక్కన బెడితే రాష్ట్రంలోని ప్రతి కోర్సులోనూ పోటీ తీవ్రంగానే ఉంది. దీంతోపాటు వివిధ కోర్సుల కౌన్సెలింగ్‌లో సమతుల్యత పాటించకపోవడం సమస్యగా మారుతోంది.

### అందనంత దూరం..

ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ గత నెల 28 నుంచి మొదలైంది. ఈ నెల 6 నుంచి 10వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి. తొలి దశ సీట్ల కేటాయింపు 10వ తేదీన ఉంటుంది. అన్ని దశల కౌన్సెలింగ్ పూర్తవ్వడానికి సెప్టెంబర్ 19 వరకు గడువు ఉంది. డిగ్రీ కోర్సుల్లో నిర్వహించే దోస్త్ కౌన్సెలింగ్ ఇంకో

మిగతా 14వ పేజీలో ▶

# డిగ్రీనా? ఇంజనీరింగా?

▶ మొదటి పేజీ తరువాయి

పది రోజుల్లో ముగుస్తుంది. మరోవైపు జాతీయ స్థాయి ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశానికి నిర్వహించే జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ (జోసా) కౌన్సెలింగ్ కూడా పూర్తి కావచ్చింది. డిగ్రీ కోర్సుల్లో దరఖాస్తు చేసిన విద్యార్థి సీటు వస్తే చేరాలా? వద్దా అన్న మీమాంసలో ఉన్నాడు. ఎందుకంటే ఇంజనీరింగ్ సీటు పైనా విద్యార్థి ఆశ పెట్టుకుంటాడు. అయితే, ఇంజనీరింగ్‌లో తాను కోరుకున్న బ్రాంచీలో సీటు వస్తుందా రాదా? అన్న సందేహం ఉంటుంది. ఇంజనీరింగ్‌లో సీటు వస్తే డిగ్రీ సీటు వదులుకోవాల్సి ఉంటుంది. కానీ, అప్పటికే డిగ్రీ కాలేజీలో రిపోర్టు చేసి, సర్టిఫికెట్లు కూడా ఇచ్చేసి ఉంటారు. ఇంజనీరింగ్‌లో సీటు వస్తే అప్పటికప్పుడు సర్టిఫికెట్లు తీసుకోవడం కష్టం. ఫీజు కూడా తిరిగి వచ్చే అవకాశం ఉండదు. పోనీ ముందుగానే డిగ్రీ సీటు వదులుకుంటే, ఆ తర్వాత ఇంజనీరింగ్‌లో సీటు రాకపోతే రెంటికీ చెడ్డ రేవడి అవుతాడు. లాసెట్ కౌన్సెలింగ్ సెప్టెంబర్ తర్వాతే మొదలవుతుంది. అప్పటివరకు విద్యార్థి ఎందులోనూ చేరకుండా ఉంటేనే లా కోర్సులో చేరే అవకాశం ఉంటుంది. ఇలా కాకుండా అన్ని కోర్సుల కౌన్సెలింగ్‌లు వెంట వెంటనే జరిగితే విద్యార్థులకు ఈ సమస్య ఉండదని నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా జోసా, రాష్ట్ర ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ తేదీలు దగ్గరగా ఉండాలని చెబుతున్నారు.

### దోస్త్ ఆఖరి అవకాశం కల్పిస్తాం



ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ ఆఖరి దశలో దోస్త్ మరో సారి నిర్వహించాలనే ఆలోచనతో ఉన్నాం. దీనివల్ల డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలు కల్పించడమే కాకుండా, ఇంజనీరింగ్ సీటు రాని వారికి డిగ్రీలో అవకాశం లభిస్తుంది. దీనిపై కసరత్తు ప్రారంభించాం.

–ప్రొ.బాలకిష్టారెడ్డి,
ఉన్నత విద్యామండలి చైర్మన్

### శాశ్వత పరిష్కారం అవసరం



కౌన్సెలింగ్‌లన్నీ ఒకేసారి నిర్వహించకపోవడం వల్ల వచ్చే సమస్యను సీరియస్‌గా తీసుకోవాలి. ఇంజనీరింగ్‌లో మంచి ర్యాంకులు వచ్చిన విద్యార్థులు కూడా మొదట డిగ్రీలో చేరుతున్నారు. ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ తర్వాత వారు ఉంటారో లేదో తెలియట్లేదు.

–వేదుల శాంతి,
కేశవ్ మెమోరియల్ కాలేజీ ప్రిన్సిపాల్